# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 273
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
ఆగస్టు 04, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## కంచ నర్సింగరావుకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు

- 25 వేల నగదు బహుమతి
- పలువురి అభినందనలు

8లో..



# ఆయనదే పెత్తనం

## దామెరలో చక్రం తిప్పుతున్న రెవెన్యూ అధికారి

- ఏళ్లతరబడి ఇక్కడే తిష్ఠ
- అక్రమాలకు ఆయనే సూత్రధారి
- కొంత మంది ప్రజాప్రతినిధులతో మిలాకత్
- గుర్రుగా ఉన్న ఎమ్మెల్యే

దామెర మండలంలో రవి కాంచని చోటు ఉంటుందేమో కాని.. ఆ అధికారికి తెలియకుండా రెవెన్యూ శాఖలో చీమ కూడా చిటుక్కుమనదన్నది సర్వత్రా చెప్పకుంటున్న విషయం. రెవెన్యూ శాఖలో ఒక ఉద్యోగి ఏళ్ల తరబడి కీలక స్థానంలో ఉంటూ అక్రమాలకు ఆజ్యం పోయడం వివాదాస్పదంగా మారుతోంది. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ, తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. తన మాట వినని అధికారులపై చాడీలు చెబుతూ, వారిని ఇరుకున పెడుతున్నట్లు సమాచారం. కొందరు రాజకీయ నాయకులతో కూడా సన్నిహిత సంబంధాలు పెట్టుకొని తన వ్యవహారాలను చక్కదిద్దుకుంటున్నట్లు తెలిసింది. రెవెన్యూ శాఖ నియమ నిబంధనలను తుంగలోతొక్కడంలో ఆయనది అందె వేసిన చేయిగా చెప్పకుంటారు. మొరం దందా, పీడీఎస్ బియ్యం, భూ సమస్యలు, భూ రిజిస్ట్రేషన్ల వంటి వాటిలో 'అంతా తానే' అన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ శాఖలోనే తిష్ఠ వేయడం ఆయనకు కలిసొచ్చిందంటున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ శాఖలో అధికారుల తీరుపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. రెవెన్యూ శాఖలో అధికారుల తీరు మారకుంటే చర్యలు తీసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. - వరంగల్ వాయిస్, దామెర



# ఐఐఎం ఏర్పాటు చేయాలి

- లోక్ సభలో గళమెత్తిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటుకు కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. దేశంలో ఐఐఎం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో సోమవారం కడియం కావ్య ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఐఐఎంకు అవసరమైన భూమి, మౌలిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 'హైదరాబాద్‌లో ఇప్పటికే ఐఎస్బీ, ఐఐటి, వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని ఎంపీ పేర్కొన్నారు. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ స్పందిస్తూ ప్రస్తుతం హైదరాబాదులో ఐఐఎం స్థాపనకు ఎటువంటి ప్రతిపాదన కేంద్రం వద్ద పరిశీలనలో లేదన్నారు. (మిగతా 8లో..)



2లో..

## గ్రీవెన్స్‌లో వినతుల వెల్లువ

హనుమకొండ, వరంగల్ కలెక్టరేట్ లో అర్జీలు స్వీకరించిన కలెక్టర్లు

బల్దియాలో కమిషనర్

## అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం..

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి
- హనుమకొండలోని తమ స్వగృహంలో వినతుల స్వీకరణ






# గ్రీవెన్స్ లో వినతుల వెల్లువ

- హనుమకొండ, వరంగల్ కలెక్టరేట్ లో అర్జీలు స్వీకరించిన కలెక్టర్లు
- బల్దియాలో కమిషనర్

**వరంగల్ వాయిస్, వరంగల్/ హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 181అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే.నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జడ్పీ సీఈఓ రాంరెడ్డి, డీఆర్ డీఓ కౌసల్య దేవి, డీఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి తదితరుల ప్రజావాణి నిర్వహించారు. మొత్తం 133 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డీపీఓ కల్పన, డీసీవో నీరజ, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి, టెస్కో డీఎమ్ఓ బొట్టు వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.





జీ డ బ్ల్యూ ఎం సీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ కా ర్యా ల యం లో ని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ విభాగాలకు సం బం ధిం చి న 109 దరఖాస్తుల స్వీకరించారు. వాటిని పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ మహేందర్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్ రావు, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 65 ఫిర్యాదులు

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 07, పెన్షన్ 09, ఇతర శాఖలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జికు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబాల భూ వివాదంపై స్పందన

- కమలాపూర్ రెవెన్యూ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
- ఆర్ఐ, వీఆర్ఓలపై చర్యలకు ఆదేశం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని అంబాల గ్రామంలో తప్పుడు పత్రాలతో సర్వే రిపోర్టులు రూపొందించిన రెవెన్యూ అధికారులపై హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గ్రీవెన్స్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబాల గ్రామానికి చెందిన బోళ్ల సందీప్ కొంతమంది అధికారులను తప్పుదోవ పట్టించి నకిలీ సర్వే రిపోర్టులు తయారుచేయించి, చుట్టుపక్కల రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని సందసాని వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సందీప్ స్థానిక రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టును ఆశ్రయిస్తున్నారని, అమాయక రైతులపై పోలీస్ స్టేషన్‌లో కేసులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2015లో బండి నాగేశ్వరరావు ఎంఆర్ఓగా ఉన్న సమయంలో సందీప్ నకిలీ పాస్ పుస్తకాలు తయారుచేయించారని, దీనిపై విచారణ అనంతరం 2022లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్, నకిలీ సర్వే రిపోర్టులు తయారుచేసిన ఆర్ఐ, వీఆర్ఓలపై చర్యలు తీసుకోవాలని హనుమకొండ ఆర్డీఓను ఆదేశించారు. వీలైనంత త్వరగా ఈ విషయంపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పాలకుర్తిలో 'దయగల గోడ' ప్రారంభం

**వరంగల్ వాయిస్, పాలకుర్తి:** నిరుపయోగంగా ఉన్న పాత వస్తువులు, దుస్తులను పేదలకు అందించాలనే లక్ష్యంతో పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో 'వాల్ ఆఫ్ కైండ్‌నెస్' (దయగల గోడ) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన మద్దెల రాజేష్, పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మదార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్ తమ వస్త్రాలను అందించారు. వారు మాట్లాడుతూ, పాలకుర్తి పరిసర ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లలోని పాత వస్తువులను ఇక్కడ ఇవ్వడం ద్వారా పేదల అవసరాలను తీర్చవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంపాల కృష్ణ, దామెర అశోక్, మహమ్మద్ హకీమ్, శోభన్, మధు పాల్గొన్నారు.




# అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం..

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి
- హనుమకొండలోని తమ స్వగృహంలో వినతుల స్వీకరణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కొండా దంపతుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. సోమవారం హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో కొండా మురళి మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా ప్రజలు ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయకుండా నేరుగా తనను సంప్రదించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే చట్టబద్ధత కల్పించకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటే వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి డిమాండ్ చేశారు.

# ఐఐఎం ఏర్పాటు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)** దేశంలో ఇప్పటికే 21 ఐఐఎంలు ఉన్నాయని వివరించారు. అయితే కేంద్రం స్పందనపై వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని యువతకు మంచి మేనేజ్‌మెంట్ విద్య అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం శక్తివంతమైన వృద్ధిని కొనసాగించడానికి, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి నాణ్యమైన మానవ వనరుల అవసరం కీలకంగా మారిందన్నారు. ఇండస్ట్రియల్, ఇన్నోవేషన్, స్టార్ట్ అప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి డిమాండ్ లను తీర్చేందుకు తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి రాష్ట్రానికి తప్పనిసరి ఐఐఎం మంజూరు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014, సెక్షన్ 93 ప్రకారం అపాయింటెడ్ డే నుంచి 10 ఏళ్ల వ్యవధిలో వారసత్వ రాష్ట్రాల పురోగతి, స్థిరమైన అభివృద్ధి కోసం షెడ్యూల్ 13లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ను ఏర్పాటుకు కేంద్రం ముందుకు రావాలని ఆమె కోరారు.



# నడికూడలో హోటల్ ప్రారంభోత్సవం

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ప్రారంభమైన ఒక హోటల్‌ను పరకాల ఎస్.ఐ. రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని బొమ్మ బాబుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మండల నాయకులు కూడా పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి, నాయకులు గోగుల రాజురెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోడెపాక కరుణాకర్, బొల్లె బిక్షపతి, పర్నెం తిరుపతిరెడ్డి, ఈర్ల చిన్ని, మలహలరావు, ఆర్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో కొత్త హోటల్ ప్రారంభం కావడం శుభపరిణామం అని వారు అన్నారు.

# జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు సరైనవి కావు

● ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జర్నలిస్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలో జరిగిన సమావేశంలో మాదాసి సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన సీఎం, ఇప్పుడు వారిని కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. "అక్షరం ముక్క రానోడు కూడా జర్నలిస్టుగా మారుతున్నాడు" అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఆయన అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా మాట్లాడటం సరికాదని సురేష్ పేర్కొన్నారు. సీఎం వెంటనే క్షమాపణ చెప్పకపోతే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలకోటి మహేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మోరే ఐలయ్య పాల్గొన్నారు.

## వేయి స్తంభాల గుడిలో నాయిని ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మనుమకొండ :** శ్రావణ మాసంలో మొదటి సోమవారం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి తన కుటుంబంతో కలిసి హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు రుద్రేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** సిద్దయ్య హోటల్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్తె వివాహ వేడుక పీడీఆర్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం(టీపీపీఎస్) రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఉజ్వలభారతి సీఈఓ, హనుమకొండ జిల్లా కార్తీక మాస వనభోజన కమిటీ కన్వీనర్, జిల్లా కమిటీ చీఫ్ అడ్వైజర్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, టీపీపీఎస్ సభ్యులు దుబాసి చక్రపాణి, గోరంటల రమేష్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్పీఆర్ ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎల్.పీ.ఆర్. ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం ఈరోజు ఘనంగా జరిగింది. బుద్ధారం గ్రామానికి చెందిన లింగంపల్లి వేణుగోపాల్ రావు నిర్మించిన ఈ కన్వెన్షన్ హాల్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు హాల్ యజమాని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి హాల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు విశాలమైన, శుభ్రమైన హాల్స్ అవసరమని, ఈ కన్వెన్షన్ హాల్ ఆ అవసరాన్ని తీరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు, హాల్ యాజమాన్యం, ఇతర అతిథులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు మంజూరు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్:** వరంగల్ నగరంలోని 32వ డివిజన్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారురాలు స్రవంతికి మొదటి బిల్లు మంజూరైంది. ఈ సందర్భంగా ఆమె డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంతోషాన్ని పంచుకుంటూ ఆమె కార్పొరేటర్‌కు స్వీట్లు పంపిణీ చేశారు.

# పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, నర్సంపేట:** అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మార్కండేయ నగర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. పట్టణ కమిటీ అధ్యక్షుడు గాజుల సాంబయ్య నేత, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వ నమోదులో భాగంగా సంఘం నాయకులు ఇంటింటికీ వెళ్లి కులబాంధవులను ఆత్మీయంగా పలకరించారు. సభ్యత్వ నమోదుపై మార్కండేయ నగర్‌లోని పద్మశాలి కులస్థులు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడతామని గాజుల సాంబయ్య నేత తెలిపారు. సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత చెప్పారు. అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి నేత మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలి యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్ నేత, బలభద్ర రవీందర్ నేత, పెండం భాస్కర్ నేత, ఆడెపు చంద్రశేఖర్ నేత, ఆడెపు రాజయ్య నేత, సమ్మయ్య నేత, బంక పరమేష్ నేత, తుమ్మ ఏకాంబ్రం నేత, జడల శ్రీను నేత, ఆడెపు రమేష్ నేత, మార్త రాజేందర్ నేత, గుల్లపెల్లి సుధాకర్ నేత, వెల్దండి మార్కండేయ నేత, వడిచర్ల సురేష్ నేత, బూర చందర్ రావు నేత తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** చిత్తుకాగితాలు ఏరుకుంటూ జీవనం సాగించే తూళ్ల ప్రభాకర్ (35) అనే యువకుడు మహబూబాబాద్‌లోని లెనిన్ నగర్ కాలనీలో దారుణ హత్యకు గురయ్యాడు. రాత్రి రహదారిపై నిద్రిస్తున్న ప్రభాకర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో మోది చంపేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. విషయం తెలుసుకున్న పోలీసులు, జాగిలాలను, క్లూస్ టీమ్‌ను ఘటనా స్థలానికి రప్పించి విచారణ ప్రారంభించారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో శ్రీను అనే యువకుడు ప్రభాకర్ చనిపోయాడని కాలనీలోని ఇళ్ల తలుపులు తట్టి అందరికీ చెప్పాడు. అయితే, ఉదయం నుంచి శ్రీను కనపడకపోవడంతో అతనిపైనే పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాకర్‌కు గతంలోనే తల్లిదండ్రులు, సోదరుడు మరణించారు. అప్పటినుంచి ఒంటరిగా ఉంటున్న ప్రభాకర్ అందరితో స్నేహంగా ఉండేవాడని, అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురికావడం తమను కలిచివేసిందని స్థానికులు మార్నేని వెంకన్న, సర్వయ్య తెలిపారు. ఈ కేసు విచారణలో సీఐ, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంలో యువతకు అశోక్ స్ఫూర్తి



**వరంగల్ వాయిస్, పరకాల :** మానవతా దృక్పథంతో సమాజ సేవలో ముందుండే అమ్మ అశోక్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో రక్తం అవసరం ఉందని తెలియడంతో, ఆయన వెంటనే స్పందించి 51వ సారి రక్తదానం చేశారు. ఒక్కసారి రక్తదానం చేయడానికే చాలామంది వెనుకాడుతున్న ఈ రోజుల్లో, అశోక్ 51 సార్లు రక్తదానం చేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. పెద్దకోడెపాక గ్రామానికి చెందిన అశోక్ వివిధ బ్లడ్ బ్యాంక్‌లలో తన రక్తాన్ని దానం చేశారు. ఆయన ఇప్పటి వరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో 16 సార్లు, ఎంజీఎంఆసుపత్రి వరంగల్‌లో 9 సార్లు, మదర్ వలంటరీ బ్లడ్ సెంటర్‌లో 10 సార్లు, పరకాల సీహెచ్ సీ బ్లడ్ బ్యాంక్‌లో 14 సార్లు, జీవన్ బ్లడ్ బ్యాంక్, హనుమకొండలో 2 సార్లు రక్తదానం చేశారు. ఆయన సేవలను పరకాల ఆసుపత్రి ఆర్ఎంఓ బాలకృష్ణ, రమేష్, కృష్ణ, ప్రశాంత్, ప్రమీల తదితరులు అభినందించారు. యువతకు అశోక్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లాలోని ముడుపుగల్లు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని దొంగలు ఆలయ తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి సుమారు 2.5 తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదును అపహరించారు. ఆలయ అర్చకులు రోజులాగే పూజలు ముగించి ఆలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూసేసరికి ఆలయ తాళాలు పగలగొట్టి ఉండడంతో వారికి అనుమానం కలిగింది. లోపలికి వెళ్లి చూడగా, అమ్మవారి ఆభరణాలు, గర్భగుడిలో భక్తులు సమర్పించిన కానుకలు, ఆలయ అర్చకుని వేతనంతో సహా లక్ష రూపాయల నగదు కనిపించలేదు. దీంతో ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా, దొంగలు ఆభరణాలు, నగదు దొంగిలిస్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. జిల్లాలో వరుసగా ఆలయాల్లో చోరీలు జరుగుతుండడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆపద వస్తే దేవుడిని వేడుకునే భక్తులకు, ఇప్పుడు దేవుడికే రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ అర్చకుడు విష్ణు ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఆగస్టు 04, 2025

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీనే అడ్డంకి

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ ప్రధాన అడ్డంకిగా వ్యవహరిస్తోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. సోమవారం హనుమకొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్నారు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న బీజేపీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీని నిలువరించేందుకు వామపక్షాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19 నుంచి నాలుగు రోజుల పాటు మేడ్చల్ జిల్లాలో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, అశోక్ స్టాలిన్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నకీర్త ఓదేలు, భాషబోయిన సంతోష్, ఏదునూరి వెంకట్రాజం, మంచాల రమాదేవి, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, జక్కు రాజు గౌడ్, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ‘భక్తి మందారాలు’ పుస్తక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, పరకాల:** కాకతీయ పద్య కవితా వేదిక ఆధ్వర్యంలో కవిచంద్ర నర్సింగోజు లక్ష్మయ్య రచించిన ‘భక్తి మందారాలు’ పుస్తకావిష్కరణ పరకాల పట్టణంలోని లష్కర్ బజార్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్.వి. చారి అధ్యక్షత వహించగా, డాక్టర్ సాంబమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. విశిష్ట అతిథిగా యల్లంభట్ల నాగయ్య పాల్గొన్నారు. సమీక్షకులు అష్టావధాని శ్రీ చేపూరి శ్రీరామ్ మాట్లాడుతూ, ‘భక్తి మందారాలు’ పుస్తకంలో పోతన చెప్పిన నవవిధ భక్తి తత్వాలలో ప్రధానమైన ‘స్తుతి’ని పద్యరూపంలో భగవంతుడికి ఆర్తిగా రచయిత సమర్పించారని కొనియాడారు. అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వీ.చారి పద్యం ప్రాముఖ్యతను వివరించగా, డాక్టర్ సాంబమూర్తి పద్య ప్రాభవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పద్య కవితా వేదిక నిర్వాహకులు అక్కెర కరుణా సాగర్, కొండా యాదగిరి, వెలుగు ప్రభాకర్, మంచికట్ల శ్రీనివాస్, తంగెళ్లపల్లి ఆనందాచారి, సిద్దెంకి బాబు తదితరులు పాల్గొన్నారు. రచయిత నర్సింగోజు లక్ష్మయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## బాధిత కటుంబాలకు పరామర్శ



**వరంగల్ వాయిస్, గణపురం:** మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగం సాయిలు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం వారి ఇంటికి వెళ్లి, సాయిలును పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అదే గ్రామానికి చెందిన పోడేటి చిన్న సమ్మయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ మత్స్యశాఖ చైర్మన్ మునిగాల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, మాజీ ఎంపీటీసీ కాలువ సాగర్, మైనార్టీ నాయకులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణపేశ్వరాలయంలో డాక్టర్ నవీన్ కుమార్ ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం:** శ్రావణ మాసం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ తన సతీమణి సుమతితో కలిసి గణపురంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఈ దంపతులకు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం, అర్చకులు వారికి శాలువాలు, పూలమాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్, సుమతి దంపతులు ఆలయ గోశాలలో పనిచేస్తున్న గణేష్‌కు మూడు నెలల వేతనం కింద రూ.15 వేలు విరాళంగా ఇచ్చారు

## తల్లిపాల వారోత్సవాలు



**వరంగల్ వాయిస్, చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, జ్యోతి ఆధ్వర్యంలో బాలింత దర్శనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జయప్రద హాజరయ్యారు. సూపర్వైజర్ జయప్రద, టీచర్లు గుర్రం స్రవంతి ఇంటికి వెళ్లి బాలింతలకు పాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అందించారు. అలాగే బిడ్డ కోసం ఒక దుస్తుల జతను బహుకరించారు. బాలింత తీసుకోవాల్సిన సమతుల ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీరు, తల్లి, బిడ్డలు వాడే బట్టల శుభ్రత గురించి వివరించారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆ తర్వాత తల్లిపాలతో పాటు బాలమృతం కూడా తినిపించాలని సూచించారు. బిడ్డకు టీకాలన్నీ సకాలంలో ఇప్పించాలని కూడా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, భాగ్యలక్ష్మి, ఉమా, స్రవంతి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, అడిషనల్ డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో వరంగల్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 25 మందిని మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరుపరిచారు. ఈ కేసులో తాటి రాజేష్, శీలం ఏసోబు, సామల రమేష్‌లకు రెండు రోజుల జైలు శిక్ష పడగా వారిని హుజూరాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 22 మందికి రూ.31,800 జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒక వ్యక్తికి కోర్టు రూ. 500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె. సుజాత తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండలంలోని కొమ్మల, విశ్వనాథపురం, మరియాపురం, శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి నిర్మాణాల నాణ్యతను తనిఖీ చేశారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా లబ్ధిదారులకు అధికారులు అన్ని విధాలా సహకరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అత్యధిక ధరలకు ఇసుకను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకున్న గ్రామాలకు అదనపు ఇళ్లను మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన వారందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తయిన వారికి దశలవారీగా బిల్లులు చెల్లిస్తామని, లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు కూడా పొందవచ్చని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# చేనేత పరిరక్షణకు ప్రతిన బూనాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత పరిశ్రమ ప్రభుత్వాల దుష్ట విధానాలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పరిరక్షణకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ చేనేత రంగ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. ఉన్న సంక్షేమ పథకాలను రద్దు చేసి, చేనేతపై జీఎస్టీ విధించి నేతన్నలకు తీరని అన్యాయం చేస్తున్న కేంద్రం, జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. చేనేత అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని, జీఎస్టీని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేతకు కేటాయించిన రిజర్వేషన్లను అమలు చేయకుండా, మిల్లు యజమానులకు ఊడిగం చేస్తున్న పాలకులు తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల రుణాలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని, నేతన్నలు ఉత్పత్తి చేసిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కూలి రేట్లను పెంచి అమలు చేయాలని, సహకార సంఘాల ఎన్నికలు తక్షణమే జరిపి సహకార వ్యవస్థను పటిష్టం చేసి కార్మికులకు పనులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చేనేత వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 7 నుంచి 14 వరకు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులలో చైతన్యాన్ని పెంచేందుకు సభలు, సమావేశాలు నిర్వహించాలని వెంకట్రాములు కోరారు.

# నేచర్ 369 గ్రాండ్ లాంచింగ్



- ఏసీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం
- కేయూసీ రోడ్డు మిర్యాల్‌కార్ కాంప్లెక్స్‌లో సందడి
- ప్రొప్రైటర్ వేణుచారికి ప్రముఖుల అభినందనలు
- ఈ నెల 10 వరకు బై వన్ గెట్ వన్ ఆఫర్

**వరంగల్ వాయిస్ , హనుమకొండ :** స్థానిక పెద్దమ్మగడ్డ–కేయూసీ రోడ్డులోని కొత్తూర్ మిర్యాల్‌కార్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'నేచర్ 369 ఫ్యామిలీ రెస్టారెంట్' ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. నగర కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, తోట వెంకన్న, చెన్నం మధు, బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మిర్యాల్‌కార్ దేవేందర్ ఈ రెస్టారెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన వంటకాలను అందించాలని, ఈ రెస్టారెంట్ ప్రముఖ హోటళ్ల సరసన నిలవాలని ఆకాంక్షించారు. రెస్టారెంట్ యజమాని ఐలాపురం వేణుచారిని వారు అభినందించారు. అనంతరం వేణుచారి అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టులు పల్లె రవి, వంశీ మోహన్, చేలిక రాజేంద్ర ప్రసాద్, ముల్క రవి, సర్వేశ్ దూదికట్ల, సలేంద్ర రవీంద్రచారి, గుంపెల్లి గౌతం, సిద్ధోజు రాకేష్, గోలి రవి, రామాచారి, నరేష్ ద్రావిడ్ తదితరులు హాజరై వేణుచారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో విశ్వబ్రాహ్మణ యూత్ నాయకులు నారాయణగిరి రాజు చారి, పెద్దోజు వెంకటచారి, షణ్ముఖాచారి, కోటిలింగం, 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్రవంతి, రెస్టారెంట్ నిర్వాహకులు విజేందర్, యుగేందర్, మనోహర్‌దాస్, క్రాంతి, నితిన్, దేవేందర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బై వన్ గెట్ వన్ ఆఫర్..

నేచర్ 369 ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల 4నుంచి 10 వరకు 'బై వన్ గెట్ వన్' ఆఫర్ అందిస్తున్నట్లు యజమాని ఐలాపురం వేణుచారి తెలిపారు. ఈ ఆఫర్ కింద ఒక చికెన్ బిర్యానీ కొనుగోలు చేస్తే మరో సింగిల్ చికెన్ బిర్యానీ ఉచితంగా లభిస్తుంది. వేణుచారి మాట్లాడుతూ తమ రెస్టారెంట్‌లో శుచి, శుభ్రతతో కూడిన నాణ్యమైన వెజ్, నాన్–వెజ్ వంటకాలను సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు. బిర్యానీ ఆర్డర్లతో పాటు క్యాటరింగ్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- బీజేపీ నాయకురాలు చందుపట్ల కీర్తి రెడ్డి

**వరంగల్ వాయిస్, గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో "మహా సంపర్క్ అభియాన్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇంటింటికీ బీజేపీ, ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు నవీన్ రావు పర్యవేక్షించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత కోటగుళ్లలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి, డోర్ స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటారు. చందుపట్ల కీర్తి రెడ్డి నాటిన మొక్కకు అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు పెట్టగా, జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిధర్ రెడ్డి నాటిన మొక్కకు బీజేపీ మొదటి పార్లమెంట్ సభ్యులు చందుపట్ల జంగారెడ్డి పేరు పెట్టారు.




ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్, మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, పున్నమి చందర్, మల్లన్న, రాణి, మేకల సమ్మయ్య, గుండా సంపత్, మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి, కుక్కముడి రమేష్, బూత్ అధ్యక్షులు పెండ్యాల శ్రీకాంత్, భూక్య హరిలాల్, దూడపాక సతీష్, రేపాక సంతోష్, దేవనూరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి అంతరాలు ఉండవు

- కేయూ రిజిస్టార్ రామచంద్రం
- సమాజ సేవకులకు అవార్డుల ప్రదానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని వెలాసిటీ జూనియర్ కాలేజీలో 'బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రం వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి 'బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్' అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్నేహానికి ఆర్థిక, సామాజిక అంతరాలు ఉండవని, తన చిన్నతనంలో స్నేహితుల ఆర్థిక సహాయంతోనే ఉన్నత విద్యను అభ్యసించానని గుర్తుచేసుకున్నారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్ మాట్లాడుతూ స్నేహం అంటేనే పరస్పర సహకారమని, పరోపకారం లక్ష్యంగానే ఫౌండేషన్‌ను స్థాపించామని తెలిపారు. కొద్దిమందితో ప్రారంభమైన ఈ ఫౌండేషన్ వేలాదిగా విస్తరించడం, అవార్డులు ప్రదానం చేసే స్థాయికి ఎదగడం సంతోషంగా




ఉందని అన్నారు. వెలాసిటీ కళాశాల చైర్మన్ కొండల్ రెడ్డి, సమాజ సేవకులు కొండ్రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పంతంగి భాస్కర్, వెలాసిటీ కరస్పాండెంట్ పొన్నం రాజు, బోనాల రమేష్, వి. మధు, తాళ్ల రవీందర్, పులి రంజిత్ గౌడ్, రాచమల్ల రాజేందర్, గోళ్ల నరేందర్, లోకుల రఘుపతిలతో పాటు అవార్డు గ్రహీతలు ఎం. పద్మ, టి. రజనీ, నళిని ప్రియ, వెలంగిని, సోమ నరసయ్య, శ్రీధర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పులిపాక హరికృష్ణ, రాజు, అచ్చునూరి కిషన్, దుండిగల్ యాదగిరి, బోడ రంజిత్, ప్రభాకర్, గోనెల విజయేందర్, రాజకుమార్, నటరాజ్, నరేష్, వినోద్, రవి, చరణ్, రవికుమార్, సతీష్, మహమ్మద్ రజాక్ పాల్గొన్నారు.

# లబ్ధిదారురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**వరంగల్ వాయిస్, పరకాల :** ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదల కలలు నెరవేరుతాయని మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ అన్నారు. పరకాల మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో వికలాంగురాలు బొచ్చు సరోజన భర్త దేవసహాయంకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటికి సంపత్ కుమార్ ముగ్గు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ మడికొండ శ్రీను, పోరండ్ల సంతోష్, నాయకులు పోరండ్ల వేణు, బండారి సుగుణాకర్, బొచ్చు భాస్కర్, ఒంటెరు రాజమౌళి, గడ్డం శివ కుమార్, దుప్పటి బాబు, బొచ్చు మహేష్, బొచ్చు బూడిది రాజు, వార్డు ఆఫీసర్లు షమీమ్, రాజమణి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా



**వరంగల్ వాయిస్, పరకాల:** దామెర మండలం, కొగిలిపై గ్రామానికి చెందిన సునీత రవి, తాను నివాసం ఉంటున్న రేకుల ఇంటిని కూల్చివేసి ఇందిరమ్మ ఇల్లు పథకం కింద కొత్త ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే, సాంకేతిక సమస్యల కారణంగా ఆమె ఇంటి మంజూరు ఆన్‌లైన్‌లో ఆమోదం పొందలేకపోయింది. ఈ విషయంపై ఆమె స్థానిక ఎమ్మెల్యేను కలిసి తన సమస్యను వివరించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి, సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఏ నిరుపేదకు కూడా కష్టం కలగకుండా చూస్తామని, తప్పనిసరిగా ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆమెకు హామీ ఇచ్చారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని వడ్డేపల్లి సాయి స్పందన హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ అలువాల తేజస్వి మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. సమాజంలో ఎక్కడైనా మత్తు పదార్థాల వాడకం గమనిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1908కు, వ్యసనం నుంచి బయటపడాలనుకునేవారు 14446కు సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఎస్ఐ మాట్లాడుతూ, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని నంబర్లకు ఫోటోలు, వీడియోలు పంపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రత్తిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి



**వరంగల్ వాయిస్, దామెర :** కొగిలివాయి గ్రామంలోని పత్తి పంటలను ఏఈఓ రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చే పురుగులు, పిండి నల్లి ఉధృతి ఎక్కువగా ఉందని గుర్తించామన్నారు. వీటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గుండా చంద్రమోహన్, జంగిలి ప్రభాకర్, జంగిలి రాజమౌళి, రవీందర్, రాజు పాల్గొన్నారు.

# వరంగల్ ఓ-సిటీలో అక్రమ పార్కింగ్

## సమస్యపై కుడా చైర్మన్‌కు వినతి



**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్ ఓ-సిటీలో అక్రమంగా పార్కింగ్ చేస్తున్న లారీలు, బస్సులు, భారీ వాహనాల వల్ల ఎదురవుతున్న సమస్యలపై కాలనీ కమిటీ సభ్యులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. దాదాపు 100కు పైగా లారీలు, ప్రైవేట్ బస్సులు, ఇతర భారీ వాహనాలను నివాస కాలనీలలో, హనుమాన్ ఆలయం ముందు పార్క్ చేయడం వల్ల వాయు, శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ అడ్డంకులు, ప్రమాదాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వాహన యజమానులకు పలుమార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యపై కుడా తరపున వెంటనే చర్యలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల్లో వాహనాలను పార్క్ చేయకుండా నివారించడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు చైర్మన్‌ను కోరారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఈ సమస్యపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష




**వరంగల్ వాయిస్ , ములుగు :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మహేందర్ జి.తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానంలో జరిగే వేడుకలకు వేదిక, సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పనితీరును ముందుగానే పరీక్షించాలని ఆదేశించారు.ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది కోసం తగినన్ని తాగునీటి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు దొంగతనాలకు పాల్పడుతున్న రాజమహేంద్రవరానికి చెందిన గొర్రెల చిన్న బాబు (32) అనే అంతర్ రాష్ట్ర దొంగను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని మహబూబాబాద్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ వెల్లడించారు. సోమవారం ఉదయం నర్సంపేట బైపాస్‌లో ఎస్ఐ శివ, ఆయన సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, హోండా షైన్ వాహనంపై వెళ్తున్న చిన్న బాబు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు అతన్ని పట్టుకుని విచారించగా, గతంలో తాను చేసిన ఆరు దొంగతనాలను ఒప్పుకున్నాడు. పోలీసులు మే 31న డోర్నకల్‌లో దొంగిలించిన హోండా షైన్ ద్విచక్ర వాహనాన్ని, మహబూబాబాద్, రామచంద్రాపురంలో దొంగిలించిన 4.5 గ్రాముల బంగారం ఆభరణాలు, 8 గ్రాముల వెండిని, మహబూబాబాద్, ఆర్టీసీ కాలనీలో దొంగిలించిన 40 తులాలతో మొత్తం సుమారు రూ. 1,00,000 విలువ గల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, నర్సంపేట, కోదాడలో చేసిన దొంగతనాలను కూడా నిందితుడు అంగీకరించాడు. దొంగిలించిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకొని, నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు.

# ఎరువుల వివరాలు పక్కాగా ఉండాలి

## ■ కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, రేగొండ:** ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆ వివరాలను స్టాక్ బోర్డుపై రైతులకు తెలిసేలా ప్రదర్శించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గరిష్ఠ ధరల కన్నా ఎక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ-పాస్ యంత్రంలో నమోదైన స్టాక్, స్టాక్ రిజిస్టర్ నిల్వలు, బిల్ బుక్కులను ఆయన పరిశీలించారు. యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటల దశలను బట్టి యూరియా వస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2,136 బస్తాల యూరియా అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. పాస్‌బుక్ లేని రైతులను తిరస్కరించవద్దని, వారు సాగు చేస్తున్న ప్రాంతాన్ని తెలుసుకుని వారికి అవసరమైన ఎరువులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. రమేష్, తహసీల్దార్ శ్వేతారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. గోవర్ధన్, బి. మాళవిక, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, పీఏసీఎస్ సీఈఓ జగన్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలి

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలలుగా బిల్లులు, ఏడు నెలలుగా గుడ్ల బిల్లులు రావడం లేదని తెలిపారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ నగలు తాకట్టు పెట్టి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నడికూడ ప్రైమరీ స్కూల్‌లో ఎంపీడీఓ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు మూడు సంవత్సరాల క్రితం హైస్కూల్‌కు వెళ్లాల్సి వచ్చిందని, ఇప్పటికీ సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని కల్యాణ్ అన్నారు. వెంటనే ఎంపీడీఓ కార్యాలయాన్ని అక్కడి నుంచి తొలగించి, పాఠశాలను విద్యార్థులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగుల వితరణ



**వరంగల్ వాయిస్, నడికూడ:** నడికూడ మండలం, కౌకొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ హనుమకొండ కనకదుర్గ 320ఎఫ్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల రమేష్ లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఎక్కువగా బడుగు, బలహీన వర్గాల పిల్లలు వస్తున్నారని, వారికి ఇటువంటి ప్రోత్సాహాలు గుణాత్మక విద్య అందించడంలో తోడ్పడతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే సమాజ భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి డి. సులోచన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు ఐదు రకాలుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు కొనసాగించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రతినిధులు వనజ, శశికళ, ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మనోహర్, లావణ్య, సాంబరాజు, సర్దార్, మనోరమ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో భక్తుల కోలాహలం



**వరంగల్ వాయిస్, గణపురం:** శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అభిషేకం తర్వాత స్వామివారిని నాగాభరణం, పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలమాలలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి మొక్కల వద్ద, నాగదేవుని పుట్ట వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. పూజా కార్యక్రమాలు పూర్తైన తర్వాత అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ◆ వాసం వెంకటేశ్వర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ:** రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రేగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, పారిశుధ్యం, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, అవుట్ పేషెంట్ విభాగాలు, ఇంటర్నల్ వార్డులు, మందుల స్టోర్లను ఆయన తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. అనంతరం రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

వార్–2 ప్రచారంలో హృతిక్ రోషన్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా.. !అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్ట్‌లు చూసినవారంతా సినిమా –టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం




# సైయారా విజయం అద్భుతం

## మోహిత్ సూరి


ప్రేక్షకులు ఎలాంటి సినిమాలకు ఎలా రియాక్ట్ అవుతున్నారో చెప్పడం కష్టతరంగా మారింది. వంద కోట్ల బడ్జెట్‌తో వచ్చిన సినిమాలను కనీసం పటించుకోవడంలేదు.. ఊహించని విధంగా చిన్న సినిమాలను మాత్రం ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇందుకు నిదర్శనం 'సైయారా'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. దీంతో ఈ చిత్ర దర్శకుడు మోహిత్ సూరి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా 17ఏళ్లు వయస్సులో మొదటిసారి సెట్‌లో అడుగుపెట్టాను. అలా ఐదేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి 22 ఏళ్లకు దర్శకత్వం ప్రారంభించాను. ఇప్పుడు నా వయసు 44 ఏళ్లు. సగం జీవితం సినిమా సెట్‌లలోనే గడిచిపోయింది. అదేంటో తెలీదు కానీ ఆ వాతావరణంలో నేను నాకు నచ్చినట్లు–ఉండగలను. సామాజిక కార్యక్రమాల్లో, ఈవెంట్‌లలో నేను మాములుగా ఉండాలని ప్రయత్నించినా ఇబ్బందిగానే ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో కేవలం దర్శకుడిగా మాత్రమే ఉంటాను. సెట్‌లో మాత్రం అలా కాదు నాకు అక్కడ ఉన్నంత సౌకర్యంగా మరెక్కడా ఉండలేను. జీవితమంతా ఇలానే గడిచిపోవాలని కోరుకుంటున్నాను. నిజజీవితంలో కంటే సెట్‌లోనే స్నేహితులను దక్కించుకున్నాను అని మోహిత్ సూరి తెలిపారు.



# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా–ఆంటోనీ ఎలాగో.. కూలీ–సైమన్ అలా ఉంటుంది. అనిరుధ్ సంగీతం అందరినీ ఆకట్టుకుంటుందని రజనీకాంత్ అన్నారు.





# కుంగిన వినాయక నిమజ్జన ఫ్లాట్ ఫాం

### ఆందోళన వ్యక్తం చేసిన కార్పొరేటర్ రవి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన ఉర్సు వినాయక నిమజ్జనం ఫ్లాట్ ఫాం కుంగడంపై స్థానిక 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మరుపల్ల రవి ఉర్సు చెరువు వద్ద తలపెట్టిన వినాయక నిమజ్జన ఫ్లాట్ ఫాంను పరిశీలించారు. మూడు సంవత్సరాల క్రితం తలపెట్టిన వాటర్ స్టోరేజీ నిమజ్జన ఫ్లాట్ ఫాం ఇప్పటికే కుంగిపోయిందన్నారు. నిమజ్జనానికి పనికిరాకుండా మారిందన్నారు. స్మార్ట్ సిటీ పనులను అధికారులు పర్యవేక్షించకపోవడంతో గట్టి వర్షం కురిస్తే వాటర్ స్టోరేజీ కట్ట తెగిపోయే అవకాశం ఉందన్నారు. ఫ్లాట్ ఫాం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా మేయర్, కమిషనర్ స్పందించి వెంటనే ఫ్లాట్ ఫాం మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతం, పోలే పాక రాజన్ బాబు, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, కుండె రాజు, అన్న శ్రీనివాస్, కోరే సాంబమూర్తి, నామాల రాజు, దాసరి రాజు, నామాల అరవింద్, అప్రోజు సమ్మక్క, విజయ పాల్గొన్నారు.

# ముంపుపై అప్రమత్తత

- విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్
- జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో సమీక్ష



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమాయత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయిలతో కలసి నగరంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికపై చర్చించారు. వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పుటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీతపై సమీక్షిస్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని, జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే డీఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డీఆర్ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్ డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొని ఉంటే సునాయసంగా వరదనుంచి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. నగరం వరద ముంపు నివారణకు తీసుకొంటున్న ముందస్తు చర్యల విషయంపై హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కు వివరించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా, రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుంచి నయీమ్ నగర్ వరకు నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టీఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డీఆర్ఎఫ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్పెషల్ సీఎస్ ను కలిసిన జిల్లా కలెక్టర్లు..

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను సోమవారం హన్మకొండలోని ఎన్ఐటీ అతిథి గృహంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరిష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# కంచ నర్సింగరావుకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు

- 25 వేల నగదు బహుమతి
- పలువురి అభినందనలు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని ఉర్సు కురుమ వాడకు చెందిన కంచ నర్సింగరావు కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రాష్ట్ర అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 7న హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో గల పీపుల్స్ ప్లాజా లో చేనేత జోలిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రాష్ట్ర అవార్డుతో పాటు రూ.25 వేల నగదు పురస్కారాన్ని అందుకోబోతున్నారు. చేనేత కార్పెట్లకు ప్రఖ్యాతి గాంచిన ఓరుగల్లులో నర్సింగరావు నిలువు మొగ్గం (పంజా కార్పెట్ ) లో నూతనంగా నాలుగు తాబేళ్ల డిజైన్ నేసి సెలక్షన్ పోటీలో అగ్రభాగాన నిలిచి అవార్డ్ కు ఎంపికయ్యారు. దీంతో ఆయనకు పలువరు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత నర్సింగరావును కలిసి శాలువాతో సత్కరించారు. ఆయన రాష్ట్ర అవార్డుకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఆల్ ఇండియా హ్యాండీ క్రాఫ్ట్ బోర్డ్ ద్వారా శిక్షణ పొంది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ ద్వారా వృత్తిని ప్రారంభించిన నర్సింగరావు అనేక రకాల డిజైన్స్ నేసి అప్పటి మాజీ కలెక్టర్ శాలిని మిశ్రా చేత ప్రశంసలు అందుకున్నారు. అల్ ఇండియా రేడియోలో చేనేత పరిశ్రమపై పలు సార్లు ప్రసంగించినారు.

ఇంతటి కళ ఉన్న నర్సింగరావుగారిని గుర్తించి అవార్డుకు పంపిన చేసిన వరంగల్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాసాని కరుణాకర్ నేత, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్ నేత, సమత పాల్గొన్నారు. అవార్డుకు ఎంపికైన నర్సింగరావును 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి, మండల సీతారాములు, వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్లు మండల నరసింహా రాములు, ముదిగిరి ఓదేలు, అన్న రాజు, దండు అజయ్, కరీమాబాద్ బీరన్న ఆలయ కమిటీ అధ్యక్షుడు కోరే కృష్ణ, ప్రధాన కార్యదర్శి మురికి రాజు, మురికి రవి, నరిగే శ్రీను, ఓసిటీ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ కంచ సంపత్, దయ్యాల సుధాకర్, దయ్యాల వీరేశం, వాసూరి శ్రీనివాస్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం

## పేదలకు సంజీవని

### ఆరోగ్యమిత్ర రాజమౌళి



**వరంగల్ వాయిస్, చిట్యాల:** రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేద కుటుంబాలకు సంజీవని లాంటిదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమిత్ర గుర్రపు రాజమౌళి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని ఒడితల గ్రామంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గుండె ఆపరేషన్ చేయించుకున్న చింతల సుధాకర్‌ను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ ఒడితలకు చెందిన చింతల సుధాకర్ (42) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వరంగల్‌లోని మెడికవర్ ఆసుపత్రికి వెళ్లగా, ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా బైపాస్ సర్జరీ చేశారని తెలిపారు. లక్షల విలువ చేసే ఈ ఆపరేషన్‌కు ఆసుపత్రి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని చెప్పారు. రోగి చింతల సుధాకర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం లేకుంటే తాను ఆపరేషన్ చేయించుకోలేకపోయేవాడినని, ఈ పథకం వల్ల తనకు పునర్జన్మ లభించిందని తెలిపారు. ఆపరేషన్‌తో పాటు ఉచిత భోజనం, వసతి, బస్సు ఛార్జీలు కూడా ఇచ్చారని, తమలాంటి పేదలకు ఈ పథకం ఒక వరమని ఆయన పేర్కొన్నారు. తన ప్రాణాలను కాపాడిన ఆరోగ్యశ్రీ జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యమిత్ర రాజమౌళి మాట్లాడుతూ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. బీపీఎల్ కుటుంబాలకు విపత్కర ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఈ పథకం ఎంతగానో సహాయపడుతుందని చెప్పారు. ఈ పథకం కింద శస్త్రచికిత్సలు, చికిత్సలను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనివల్ల అనేక మంది పేదలకు కొత్త జీవితం లభిస్తుందని ఆయన తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com